بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 7.7.2017 (TELUGU)**

## వ్యతిరేకుల దుష్ఫలితము

## అహ్మదియ్యత్ స్వీకరించిన వ్యక్తుల విశ్వాసభరిత సంఘటనలు

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 7.7.2017 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్, మార్డన్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించిరి.

ప్రవక్తలు ప్రకటించుకొన్న తరువాత వారు వ్యతిరేకించబడినట్లు మనము వారి చరిత్రలో చూచెదము. జమాఅత్ వ్యాపించినకొద్ది వ్యతిరేకత, అసూయ కూడ పెరుగును. ప్రకటనకర్త అల్లాహ్ తఆలా తరపున పంపబడును, వ్యతిరేకించబడినను అతనికి అభివృద్ధి వాగ్దానములు, శుభవార్తలు అల్లాహ్ తఆలా అందించును అందుకే ఎటువంటి వ్యతిరేకత అయినను అభివృద్ధిలో ఆటంకము ఏర్పడదు, ఏర్పడలేదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను అల్లాహ్ తఆలా మసీహ్, మహ్దీగా చేసి పంపెను. ఈ పద్ధతి ప్రకారము వారితో కూడ అల్లాహ్ తఆలా వ్యవహరించెను. వ్యతిరేకతల గురించి అల్లాహ్ తఆలా వారికి వార్తనందించినట్లే వ్యతిరేకుల దుష్ఫలితము, వ్యతిరేకతలు ఎదురైనను వారి సంస్థ పెరుగును, వారికి సహాకారములు లభించునని కూడ వార్తనందించెను. అల్లాహ్ తఆలా వారితో ఇట్లనెను. నీ స్వచ్ఛమైన, హృదయపూర్వక అభిమానుల వర్గమును పెంచుదును. మరో దైవవాణి ఇట్లు గలదు. నేను నీతో, నీ చిరంజీవుల వెంట యున్నాను. అల్లాహ్ తఆలా ఇట్లనెను. يَنۡصُرُكَ رِجَالٌ نُّوۡحِيۡ اِلَيۡهِمۡ مِّنَ السَّمَآءِ ఎవరి హృదయములలో మేము మా వైపున దైవవాణి అందిస్తామో వారు నీకు సహకరింతురు. మరల ఇట్లనెను. నేను నీకు గౌరవము ఇచ్చెదను, పెంచెదను. మరొక దైవవాణి ట్లు గలదు. يَنۡصُرُكَ اللّٰهُ مِنۡ عِنۡدِهٖ అల్లాహ్ తఆలా తన వద్ద నుండి నీకు సహకరించును.

ప్రచారము గురించి అల్లాహ్ తఆలా ఈ వాగ్దానము కూడ గలదు. నేను నీ ప్రచారమును భూ అంచుల వరకు చేర్చెదను. మరల ఇలా కూడ అనెను. كَتَبَ اللّٰهُ لَاَغۡلِبَنَّ اَنَا وَرُسُلِيۡ అనగా నేను నా ప్రవక్తయే విజయులగుదుమని అల్లాహ్ తఆలా నిర్ణయించియున్నాడు. నవూజుబిల్లాహ్! ఇవి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అల్లాహ్ తఆలా పేరున బూటకముగా చెప్పిన బాహ్య మాటలు మాత్రమే కావు. అల్లాహ్ తఆలా ప్రతి కాలములో ఆచరణాత్మకంగా కూడ వ్యవహరించుచున్నాడు. ఒక చోట వ్యతిరేకుల కుట్రలను వారిపైనే తిప్పికొట్టి తన సహాకార ఆచరణాత్మక దృశ్యములను, మరొక చోట స్వయముగా వారికి మార్గదర్శనము చేసి అహ్మదియ్యత్ సత్యమును చూపును. ఇంకో చోట వ్యతిరేకుల దాడులకు విరుద్ధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను విశ్వసించినవారికి సహకరించవలెనని ఇతరుల హృదయములలో ఆలోచన కలిగించును. వ్యతిరేకుల దుష్ఫలితము గురించి ఇప్పుడు నేను కొన్ని సంఘటనలను ప్రవేశపెట్టెదను.

నాజిర్ దావతె ఇలల్లాహ్ ఖాదియాన్ ఇట్లు వ్రాసిరి. ఇస్హాఖ్ నామము గల ఒక ముఅల్లిమ్ గారు రమజాన్ సమీపించుచుండగా రమజాన్ సమయ పట్టిక గురించి చెప్పటానికి తమ బంధువు ఇంటికి వెళ్లిరి. సమయ పట్టిక ఇచ్చి రమజాన్ వైభవము, శుభముల గురించి తెలుపుచుండగా మధ్యలోనే అహ్మదియేతరుడైన ఇక్బాల్ నామము గల ఒక నవయువకుడు వచ్చి కూర్చొనెను. కొంత సమయము వరకు అతడు ముఅల్లిమ్ గారి మాటలను వినెను. అనంతరం వీరెవరని ఇంటివారిని అతడు అడిగెను. వారి బంధువులు స్పష్టముగా చెప్పుటను సముచితంగా భావించక వీరు ఫలానా గ్రామము నుండి వచ్చినారని మాత్రమే వారు చెప్పిరి. కాని ముఅల్లిమ్ గారు నేను అహ్మదియ్య జమాఅత్ ముఅల్లిమ్‌నని స్పష్టముగా తమ పరిచయం చేయించిరి. బదులుగా ఆ వ్యక్తి తీవ్ర ఆగ్రహానికి గురయ్యెను. అతని అపోహలను తొలగించుటకు ముఅల్లిమ్ గారు తమ పూర్తి పరిచయం చేయించుటకు ప్రయత్నించిరి. కాని వినుటకు ఆ వ్యక్తి నిరాకరించెను. మాటమధ్యలో పవిత్ర ఖుర్‌ఆన్, ఇస్లాం, హుజూర్ పాక్ సల్లల్లాహు అలైహి వసల్లం పేరు వచ్చినప్పుడు ఇస్లామీయ ప్రత్యేక నామములను వినియోగించే అర్హత మీకు లేదని అతడనేది. పాకిస్తానీ మౌల్వీల ప్రభావమే యున్నట్లున్నది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నామము వచ్చినప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను తీవ్రంగా దూషించేవాడు. నేను సవూది అరబ్, బహ్రైన్,

ఖతర్ మొ॥ దేశములలో యుండి వచ్చాను. మీ గురించి అన్ని తెలుసునని అనెను. సమస్త ఇస్లామీయ దేశములు మీకు వ్యతిరేకంగా తీర్పు చెప్పాయి. దారిలో సర్పము, ఖాదియానీ ఎదురైనచో సర్పమును వీడి ఖాదియానీని హతమార్చాలని కూడ చెప్పారు. ఖాదియానీని హతమార్చి, పుణ్యము కూడగట్టుకొను అవకాశము నేడు లభించినది, నన్ను కొట్టడానికి అతడు పదే పదే లేచేది. కాని అతడు సఫలము కాలేకపోయెను. ఎంతో ఓర్పు, సహనముతో నేనతని మాటలను విన్నాను. దూషణ, తిట్లలో అతడు హద్దులు దాటినప్పుడు నేను అహ్మదియ్య జమాఅత్ ముఅల్లిమ్ కానిచో చంపే లేదా చనిపోవు నీ కోరికను తీర్చేవాడిని, కాని దూషణలకు బదులు ప్రార్థనలు చేయాలని మాకు బోధించబడెను, అందుకే నేను సహనము పాటించుచున్నానని చెప్పితిని. అనంతరం అతడు మౌనము పాటించి, నేటి తరువాత మీరు ఈ గ్రామములో కనిపించినచో అంతుచూస్తానని హెచ్చరించెను. ఎవరు దుష్ఫలితానికి గురవుతారో సమయమే చెప్పునని నేను సమాధానమిచ్చి నేను మౌనముగా అక్కడి నుండి వెళ్లిపోతిని. ఖాదియానియ్యత్‌ను వీడమని చుట్టు ప్రక్కల గ్రామస్తులకు ఈ వ్యక్తి చెప్పుచుండెను. కాని ప్రజలు ఇతని మాటను పట్టించుకునేవారు కాదు. రమజాన్ తరువాత నేను పదిహేను రోజులు సెలవు తీసుకున్నాను. తిరిగి వచ్చిన తరువాత జమాఅత్‌ను దూషించిన ఇఖ్బాల్ అనే వ్యక్తి అకస్మాత్తుగా గుండె పోటుకు గురై చనిపోయాడని ఒక వృద్ధురాలు నాకు తెలిపెను. ఈ సంఘటనతో జమాఅత్ సభ్యుల విశ్వాసము పెరగడంతో పాటు ఆ చిన్న గ్రామములో మేము మా కన్నులతో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు అందిన అల్లాహ్ తఆలా సహాయమును చూచినాము, అవమాన పరచేవారు అవమానాకిని గురై అంతమైనట్లు చూచినామని అహ్మదియేతరులు కూడ చాలా ప్రభావితమైనారు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ప్రాపంచిక అభివృద్ధి వలన ప్రజలు ధర్మము నుండి దూరమైనట్లు నేడు మనము చేస్తున్నాము. కాని ధర్మము వైపు అసక్తి కలిగిన వారు కూడ యున్నారు. సన్మార్గ అన్వేషణలో యున్నారు. అల్లాహ్ తఆలా కూడ వారి హృదయములను ఎరుగును. అందుకే వర్తమాన ఇమామ్‌ను స్వీకరించుటకు అవకాశములు కూడ కల్పించును. ప్రపంచము స్వీకరించాలనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను పంపెను. అల్లాహ్ తఆలా అనుగ్రహముతో ప్రజలు స్వీకరించుచున్నారు.

ఆయూరికోస్ట్ ముబల్లిఘ్ ఇట్లు వ్రాసిరి. స్థానిక ముబల్లిఘ్‌తో కలిసి ఒక గ్రామమునకు ప్రచార నిమిత్తం వెళ్లినాము. మసీహ్ మౌవూద్, ఇమామ్ మహ్దీ ఆగమనము గురించి ప్రజలకు చెప్పినాము. కొంత కాలము తరువాత రెండవ సారి అక్కడికి వెళ్లినాము. ఆ గ్రామ ఇమామ్‌తో పాటు 15 మంది అహ్మదియ్యత్ స్వీకరించారు. ఈ నెలలో ఖుద్దాముల్ అహ్మదియ్య జాతీయ ఇజ్తిమా ఆబిజాన్‌లో జరుగుచున్నదని వారికి తెలుపబడెను. జమాఅత్‌ను, వీరెటువంటివారో నిశితంగా పరిశీలించుటకు ఒక వ్యక్తిని ఆబిజాన్‌కు పంపాలని గ్రామస్తులన్నారు. ఆ గ్రామములోని ఒక వ్యక్తి ఇజ్తిమాలో పాల్గొని తిరిగి వచ్చిన తరువాత వీరెటువంటివారో, ఎంతటి సోదరభావ వాతావరణము యుండెనో, దాని మంచి ప్రభావము పడినదని తెలిపెను. కొంత కాలము తరువాత వారు ప్రచారము కొరకు మరల వెళ్లగా అక్కడ రాత్రి ఇషా నమాజ్ తరువాత, మరల ఫజర్ నమాజ్ తరువాత మసీహ్ మౌవూద్ గురించి ప్రశ్నోత్తరాలు జరిగెను. చాలా సమయము వరకు ఈ ప్రశ్నోత్తరాలు జరిగినవి. తద్వారా మరో 26 మంది అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి. ఇలా అక్కడ మొత్తం 41 మందితో జమాఅత్ ఏర్పడినది.

వ్యతిరేకత అంతము, అల్లాహ్ తఆలా సహకార సంఘటన వ్రాయుచు బేనిన్ ముబల్లిఘ్ ఇట్లు వ్రాసిరి. నా రీజన్‌లో రెండు పెద్ద రేడియో స్టేషన్ల ద్వారా జమాఅత్ ప్రచారము కొనసాగుచున్నది. ఈ ప్రాంతములోని చాలా మంది వరకు జమాఅత్ సందేశము అందుచున్నది. ఒక రేడియో స్టేషన్‌లో ప్రతి బుధవారము 30 నిమిషముల కార్యక్రమము ప్రసారమగుచున్నది. కాని ఈ రేడియో చానల్ వైస్ డైరెక్టర్ మమ్ములను వ్యతిరేకించేవాడు. మా కార్యక్రమాలలో ఆటంకము ఏర్పాటు చేయుటకు ప్రయత్నించుచుండెను. దైవికముగా ఇదే రేడియో స్టేషన్‌లో రేడియోలో కరప్షన్ ఆరోపణలో న్యాయస్థానము అతనికి కారాగార శిక్ష విధించెను. క్రొత్తగా వచ్చిన వైస్ డైరెక్టర్ గారికి మిషన్ రావాలని మేము ఆహ్వానించాము. జమాఅత్, ఇస్లాం విశ్వాసముల గురించి వారికి చెప్పబడెను. పఠించుటకు కొంత లిటరేచర్ ఇచ్చి మా ప్రచార ఉద్దేశము తెలిపితిమి. కొంత కాలము వారకు వారు మా ప్రచార కార్యక్రమాలను వింటుండిరి. కొంత కాలము తరువాత వారితో రెండవ సారి భేటి అయినప్పుడు క్రొత్త డైరెక్టర్ గారిట్లనిరి. నేను మీ ప్రచారముతో చాలా ప్రభావితమైనాను. మీ ప్రచార పద్ధతి చాలా ఆసక్తికరంగా యున్నది. ఒక కార్యక్రమము కొరకు మీరు చెల్లించుచున్న ఈ నగదులో ప్రతి వారము మరొక కార్యక్రమము నేను మీకు శాశ్వతముగా ఉచితముగా ఇచ్చుచున్నాను. తద్వారా నిజమైన ధార్మిక బోధనలు ప్రజలకు తెలియవలెను. ఇస్లాం గురించి గల తప్పుడు విశ్వాసములు దూరము కావలెను. ఒకప్పుడు కార్యక్రమమును కొనసాగించుటకు చింతుచుంటిమి. ఇప్పుడు అదే ఖర్చులో అధిక సమయము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం, ఇస్లాం నిజమైన సందేశము

అందించుటకు అల్లాహ్ ఆలా అవకాశము కల్పించెను.

స్వయముగా అల్లాహ్ తఆలా హృదయములను తెరుచు మరో సంఘటన ఇట్లు గలదు. అహ్మద్ గారని వీరు ఈజిప్టు దేశ మిత్రులు. ఇస్లాం నిజమైన, స్పష్టమైన వివరణ చేయడం వలన మీకు వందనం చేయుచున్నాను. మీరు తెలిపేది దయాసాగరులైన రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి నిజమైన ఇస్లాం. దాయిష్ దాని చర్యలతో మేము విసిగిపోయాము. మా ఆలోచనలన్ని మీ లాగా మారినచో బాగుండును. కార్యక్రమములో చెప్పిన విధముగా నేను రెండు రకాతులు ఇస్తిఖార నమాజ్ సలిపినాను. అదే రాత్రి స్వప్నములో ఇట్లు చూచితిని. నా గృహము ముందున్న గృహములన్ని తొలగిపోవుచున్నవి. తుదకు నా గృహము ముందు ఖాళీ స్థలము ఏర్పడినది. తరువాత నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గృహమును చూచినాను. మీరు తరచు కార్యక్రమాలలో బేక్ స్క్రీన్‌లో చూపుచున్న ఖాదియాన్‌లో గల దారుల్ మసీహ్ ప్రాంతమును నేను స్వప్నములో చూచితిని. ఇదెలా బయటికి వచ్చుచున్నదని నేను ఆశ్చర్యపోయాను. అందులోని కాంతి వెలువడుచుండగా నేను చూచితిని. పగలు చంద్రుడు ఉదయించినాడని ప్రజలు అంటున్నట్లు నేను విన్నాను. సూర్యుడు చంద్రుడు రెండు పగలే ప్రత్యక్షమైనవని నేను వారితో అన్నాను. నేను చాలా సంతోషించాను. ఎందుకనగా నేను మొదటి సారి ఇస్తిఖార చేసి అల్లాహ్ తఆలాతో సమాధానము పొందాను. నేను గతములో ముస్లింగానే యున్నను మొదటి సారి అల్లాహ్ తఆలా సామీప్యమును పొందుచున్నాను. అహ్మదియ్య జమాఅత్ వల్లనే ఇది సాధ్యమైనది. నేను మీరందరికి కృతజ్ఞునిగా యుందును.

దైవస్వప్నము ద్వారా స్వయముగా అల్లాహ్ తఆలా ఎలా మార్గదర్శనము చేయుచున్నాడో తెలుసుకొనుటకు యమన్ మహిళ ఈమాన్ గారిట్లు తెలిపిరి. ఇమామ్ మహ్దీ కాలము వరకు జీవించాలని నాకు బాల్యము నుండే కోరిక యుండెను ఇందుకు దుఆ చేసేదానిని. ఒక రోజు నేనొక అరబీ చానల్ చూచుచుంటిని. అందులో ఒక ధార్మిక కార్యక్రమములో ఒక ప్రఖ్యాత మౌల్వీతో ఎవరో ఒకరు అహ్మదియ్య జమాఅత్ పేరెత్తకుండానే ఇట్లు ప్రశ్నించెను. ఇమామ్ మహ్దీ అవతరించారు, వారి తరువాత ఖిలాఫత్ ఏర్పడినదని వారు ప్రకటించుచున్నారు. మౌల్వీ గారిట్లు సమాధానిమిచ్చిరి. వీరు అపోహలతో కూడిన విశ్వాసములు కలిగియున్నారు, అబద్ధీకులు. కనుక మీరు వీరి వలలో చిక్కుకునే బదులు తమ రోజువారి జీవితము గడుపుము. ఎందుకనగా ఇమామ్ మహ్దీ వచ్చినప్పుడు అందరికి తెలిసిపోవును. వారిని అన్వేషించవలసిన అవసరం లేదు. ఈ మహిళ ఇట్లు తెలిపెను. ఈ విషయము నా మెదడులో మిగిలిపోయినది. అనంతరం ఒక రోజు 2009లో కొందరు వ్యక్తులు ఇమామ్ మహ్దీ అవతరించినట్లు ప్రకటించుచున్న ఒక చానల్ నేను చూచితినని నా చిన్న తమ్ముడు నాతో చెప్పెను. ఇది వినగానే పైన తెలిపిన మౌల్వీతో అడిగిన ప్రశ్న వారి సమాధానము గుర్తుకొచ్చినది. ఇమామ్ అవతరణ గురించి ప్రశ్నించబడిన సంస్థ ఇదేనని నేను అర్థము చేసకున్నాను. నేను నా సోదరునితో ఈ చానల్ ఫ్రీక్వెన్సీ తీసుకొని చానల్ పెట్టినాను. అప్పుడు అల్‌హివారుల్ ముబాషిర్ ప్రసారమగుచుండెను. ఈ కార్యక్రమములో పాల్గొన్నవారిని ఒక్కొక్కరిగా చాలా క్షుణ్ణంగా చూచితిని. వారి ముఖములపై విచిత్ర మెరుపు, కాంతి యుండెను. ఇంత మంచి బుద్ధిమంతులైనను మార్గభ్రష్టులైనారని వారిపై నాకు దయ కలిగెను. అనంతరం నేనిట్లు భావించితిని. నేడు మనలో ఐక్యత అవసరమున్నది. కాని వీరు వచ్చి మరో వర్గమును స్థాపించిరి. ఇస్లాంలో ఇంత కంటే ముందు వర్గములు తక్కువున్నయా. ఈ భావన కలిగియున్నను వారి మాటలు వినగా నాకు నచ్చినవి. ఈ కార్యక్రమము ముగిసిన తరువాత ఒక ఖసీదహ్ వినిపించబడెను. ఇది హజ్రత్ ఇమామ్ మహ్దీ రచించారని దీని గురించి వారు వ్రాసిరి. ఈ ఖసీదహ్ వాక్యములు ఎంతో ప్రభావితంగా యుండెను. నేను నా భర్తతో కలిసి ఈ చానల్‌ను చూడడం మొదలు పెట్టితిని. దిన దినానికి ఈ చానల్‌తో మా అనుబంధము పెరుగుచూ పోయినది. తదుకు కొద్ది రోజులలోనే ఇతర చానల్లన్ని వదిలిపెట్టి కేవలం ఎమ్.టి.ఏ. చానల్ మాత్రమే చూడసాగితిమి. కుటుంబములోని ప్రతి వ్యక్తి ఈ చానల్ ద్వారా ప్రసారమయ్యే విషయములను ఇష్టపడసాగెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వాక్యముల ప్రభావము చాలా విచిత్రముగా యుండెను. వారి ఖసీదహ్ వినుచుండగానే నేను కన్నీరు పెట్టుకుంటిని. ఈ పదములు అల్లాహ్ తఆలా వైపున అవతరించిన వ్యక్తి ద్వారనే వెలువడవచ్చును. ఇటువంటి గట్టి ప్రభావము, హృదయమును అత్తుకునే సందేశము ఒక సాధారణ వ్యక్తికి సాధ్యము కాదని భావించాను. అన్ని విషయముల గురించి సంతృప్తి కలిగిన తరువాత జనవరి 2010లో బైఅత్ ఉత్తరము వ్రాసినాను. ఇంటర్నెట్ దుకాణము నుండి ఉత్తరము పంపుటకు నా భర్త చాలా ప్రయత్నించెను. కాని సఫలము కాలేదు. ఈ సఫలము లభించకపోవడంతో నా బాల్యములో చూచిన ఒక స్వప్నము నాకు గుర్తుకు వచ్చెను. ఒక ఎడారి ప్రాంతములో నాకొక పొడగాటి ఛాయ కనిపించుచుండెను. ఇది ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఛాయ అని నాకు స్వప్నములో తెలుపబడెను. ఈ ఛాయ నా వైపు చెయ్యి చాపెను. దానిని

పట్టుకొనుటకు నేను పరుగెత్తినాను. ఈ ప్రయత్నములోనే పడుచు లేస్తూ పరుగెత్తడం మొదలు పెట్టుతాను. ఇంతలోనే నేను నిద్ర లేచితిని. ఈ స్వప్నములో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఛాయ అనగా వారి విశిష్టతలకు ఛాయ రూపులైన, ఛాయ ప్రవక్త అయిన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అని నేను భావించుచున్నాను. అల్లాహ్ తఆలా కరుణించి ప్రయత్నించిన తరువాత వారి హస్తమును పట్టుకునే అవకాశము నాకు కలిగించెను. అనేక ప్రయత్నములు విఫలమైన తరువాత మార్చి 2010 లో బైఅత్ చేయుటలో మేము సఫలమైనాము. బైఅత్ చేసినప్పటి నుండి అల్లాహ్ తఆలా శుభములు వర్షము వలె అవతరించుచున్నవి. దైవ శక్తులు ఎంతగా కనిపించుచున్నవనగా వాటిని మా నాలుకలు చెప్పలేవు. నిజముగానే అతడు వచిత్ర మహిమగల దేవుడు. దుఆ చేసినప్పుడల్లా ఆమోద దృశ్యములను చూచితిమి. మా దేవుడు చాలా కరుణించువాడు. ఇంకను వారిట్లు వ్రాసిరి. మీ పట్ల, సమస్త విశ్వాసుల పట్ల నా హృదయములో ప్రేమ నా మనసు, కుటుంబము, సంతానము, ప్రజలందరు చల్లటి నీరు కంటే ఎక్కువ ఇష్టమైన వారు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. వ్యతిరేకతలు, షైతాన్ దాడులు ఎదురైనను సత్యస్వభావికులకు అల్లాహ్ తఆలా మార్గదర్శనము చేయుచు వచ్చుచున్నాడు. వారి అపోహలను దూరము చేసి అహ్మదియ్యత్‌ను స్వీకరించే అనుగ్రహము కల్పించుచున్నాడు. ఇటువంటి అనేక సంఘటనలు మన ముందుకు వచ్చును. అల్లాహ్ తఆలా స్వయముగా వారిని పట్టుకొని అహ్మదియ్యత్‌ను స్వీకరించే అనుగ్రహము కల్పించుచున్నాడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సహాయ, సహకార దృశ్యములను చూపించుచున్నాడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో ఇల్లాహ్ తఆలా ఇట్లనెను. ప్రపంచము ముగియునంత వరకు నీ పేరును గౌరవముగా నిలుపుదును. నీ ప్రచారమును భూ అంచుల వరకు చేరుస్తాను. మరల ఇట్లనెను. నీ అవమానము గురించి చింతుంచుచున్న వారు, నీ నామమును విఫలము చేయుటకు, నిన్ను ఓడించుటకు ఆలోచించుచున్న వారు స్వయముగా విఫలమగుదురు, విఫలముతో మరణింతురు. అల్లాహ్ తఆలా దీని ప్రకారము ప్రతి రోజు జమాఅత్‌లో వినయము, విశ్వసనీయతతో ప్రవేశించుటకు ప్రతి వినయునికి, అహ్మదీకి అనుగ్రహమిచ్చుచున్నాడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో చేయబడిన అనేక వాగ్దానములు పూర్తి అయినట్లు మనము చూడగా అధిక సంఖ్య అను వాగ్దానము కూడ పూర్తి అగును. ఇన్‌షాఅల్లాహ్. అల్లాహ్ తఆలా శుభములను పొందుటకు మనము తమ వినయమును పెంచుకోవలెను. తద్వారా అల్లాహ్ తఆలా శుభములకు వారసులగుదుము. ఇందుకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఒక పంక్తిని వినిపించెదను.

తమ కుట్రలు, తమ నిరాధార అసత్యములు, ఆరోపణలతో, తమ అవహేళనతో అల్లాహ్ తఆలా సంకల్పములో ఆటంకము ఏర్పరచుదురని లేదా ప్రపంచమును మోసము చేసి దానిని వాయిదా వేయు వ్యాధికి గురి చేయుదురని వ్యతిరేకులు భావించుచున్నారా. సత్యవిరోధకులు గతములో సఫలమైనచో ఇప్పుడు కూడ అగుదురు. కాని అల్లాహ్ వ్యతిరేకులు, ఆకాశములో తీసుకోబడిన అతని సంకల్పమునకు గల వ్యతిరేకులు సదా అవమానము, ఓటమికి గురైనచో వీరు కూడ తప్పక ఒక రోజు విఫలమై, అవమానానికి గురగుదురు. అల్లాహ్ చెప్పినది ఎన్నడు తప్పు కాలేదు. తప్పు కాదు. كَتَبَ اللّٰهُ لَاَغۡلِبَنَّ اَنَا وَرُسُلِیۡ అనగా నేను నా ప్రవక్త విజయము సాధింతుమని అల్లాహ్ తఆలా ఆది నుండి నిర్ణయించియున్నాడు. క్రొత్త శాసనము లేదా క్రొత్త దావా, క్రొత్త బిరుదుతో కాక ఆ ఖాతముల్ అన్బియా పేరున పొంది, అతనిలోనే లీనమై, అతని రూపమై అల్లాహ్ ప్రవక్త, సత్పురుషడను. ఆది నుండి అనగా ఆదమ్ కాలము నుండి ఆంహజ్రత్ సల్లల్లాహుయ అలైహి వసల్లం వరకు సదా ఈ సూక్తి భావము సత్యమైనది. ఇప్పుడు నా గురించి సత్యమే అగును. ఇన్‌షాఅల్లాహ్! ☆ ☆ ☆

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Hafiz Syed Rasool Niyaz, Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

..................................................................

..................................................................

..................................................................